

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం

26 మే 2025 పేజీలు : 08


## జెండా మోసిన కార్యకర్తల రుణం తీర్చుకుంటాం



- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని క్రమక్రమంగా నెరవేరుస్తున్నాం
- కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటాం
- 10వ డివిజన్‌లో కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మంత్రి కుమార్తె షరణి

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :**

జెండా మోసిన కార్యకర్తల రుణం తీర్చుకోవడం తమ బాధ్యత అని, ఇందుకోసం కార్యకర్తల సంక్షేమంతో పాటు నెల్లూరు నగర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నారని మంత్రి కుమార్తె షరణి తెలియజేశారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 10వ డివిజన్లో ఆదివారం తెలుగు యువత జిల్లా అధ్యక్షులు తిరుమల నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మంత్రి నారాయణ కుమార్తె షరణి పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆమెకి టీడీపీ శ్రేణులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా

-మిగతా 2లో




## వైద్యరంగంలో కిమ్స్ మరిన్ని విజయాలు సాధించాలి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**



వైద్య రంగంలో ఉత్తమ వసతులతో కూడిన వైద్య సేవలు అందించడం కిమ్స్ హాస్పిటల్‌కే సాధ్యమైందని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ 25 ఏళ్ల కాలంలో అనేక మైలు రాళ్లు అధిగమించి ఈ స్థాయికి చేరుకున్నారని చెప్పారు. నగరంలోని కస్తూరి దేవి గార్డెన్స్‌లో వైభవంగా నిర్వహించిన కిమ్స్ హాస్పిటల్ సిల్వర్ జూబ్లీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేయగా.. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాజ్యసభ ఎంపీ బీద మస్తాన్ రావు, బొల్లినేని కృష్ణయ్య, శీనయ్య, భాస్కర్ రావ్, ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి మాట్లాడారు. కిమ్స్ హాస్పిటల్ స్థాపించిన బొల్లినేని కుటుంబానికి నెల్లూరు కావడం గర్వంగా ఉందన్నారు. నెల్లూరు వ్యక్తి ఈ స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందన్నారు. కిమ్స్ తన సేవలను ఐదు రాష్ట్రాలకు విస్తరించిందని, ఇది గొప్ప విషయమన్నారు. ప్రజలకు తక్కువ ధరకే మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. కిమ్స్ గురించి చెప్పేటప్పుడు డాక్టర్ శ్రీనివాసరాజు గురించి మాట్లాడుకోవాలన్నారు. ఆయన కిమ్స్‌కు మాత్రమే కాదని, నెల్లూరు ప్రజల వ్యక్తి

-మిగతా 2లో

## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్టు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ని ఆదివారం బెంగళూరులో అరెస్ట్ చేశారు. సైదాపురంలోని రుస్తుం క్వార్జ్ లో జరిగిన అక్రమాలపై ఎ 4 ముద్దాయిగా ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. రుస్తుం క్వార్జ్ లో 250 కోట్లు రూపాయలకు పైగా క్వార్జ్ ని అక్రమంగా తరలించారని కేసు నమోదు చేసిన విషయం తెలిసినదే. ఇప్పటిదాకా పోలీసులు మూడుసార్లు కాకాణి గోవర్ధన్ రెడ్డికి నోటీసులు ఇచ్చిన పోలీసుల ఎదుట హాజరు కాకుండా ముందుగా హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. హైకోర్టులో కూడా కాకాణికి చుక్కెదురు కావడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించడం జరిగింది. ఇక్కడ కూడా ఆయనకి బెయిల్ తిరస్కరించడంతో గత కొన్ని నెలల నుంచి అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు. దీంతో పోలీసులు గత రెండు నెలల నుంచి కాకాణి పట్టుకునేందుకు


-మిగతా 6లో

## అధ్వానం.. పారిశుద్ధ్యం



### నామమాత్రంగా ఇంటింటి చెత్త సేకరణ

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :**



నగర పాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్‌లో ఇంటింటి చెత్త సేకరణ నామాత్రంగా మారిందని పలువురు అంటున్నారు. నగరపాలక సంస్థ పరిధిలో నిత్యం 350 టన్నులు చెత్త సేకరణ చేయాల్సి ఉంది. ఇంటింటి చెత్త సేకరణ కోసం వాహనాలు ఏర్పాటు చేసినప్పటికీ అవి ప్రతినిత్యం రాకపోవడం విశేషం. కొన్ని ప్రాంతాల్లో నిత్యం వస్తున్నప్పటికీ మురికివాడల ప్రాంతాల్లో చెత్త సేకరణ వాహనాలు మొక్కుబడిగా రావడం విశేషం. ఇంటింటి చెత్త సేకరణపై శానిటరీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇంటింటి చెత్త సేకరణ నామాత్రంగా మారిందని పలువురు అంటున్నారు. అదేవిధంగా ఇంటింటి చెత్త సేకరణకు సంబంధించి తడి, పొడిచెత్త వేరు చేయవలసి ఉన్నప్పటికీ ఒకే విధమైన చెత్తగా వాహనాల్లో వేయడం గమనార్హం. అదే విధంగా వీధుల్లోని సైడ్ కాలవల్లో కూడా పూడికతీత తీయకపోవడంతో చాలా చోట్ల మురుగునీరు పారుదలకు నోచుకోకపోవడం విశేషం. నగర పాలక సంస్థ శానిటేషన్ విభాగానికి లక్షల రూపాయలు కేటాయిస్తున్నప్పటికీ అధికారులు పర్యవేక్షణ మాత్రం కరువైందని చెప్పవచ్చు. కొన్నిచోట్ల డివిజన్లో శానిటరీ కార్యదర్శులు కూడా పర్యవేక్షణ లేకపోవడంతో పలుచోట్ల పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. నగరంలోని ప్రధాన రహదారుల మినహా వీధుల్లో నిత్యం ఎక్కడ కూడా

-మిగతా 2లో

# మొక్కులు తీర్చే ముళ్ళకంప !

## తిమ్మానాయుడుపేటలో వైభవంగా కంప తిరుణాళ్ళు





**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ముళ్ళకంప ఏమిటి మొక్కులు తీర్చేది అనుకుంటున్నారా.. అవునండి బాబు నిజమే.. ఆ గ్రామంలో ఏళ్ల తరబడి నుండి కంప తిరుణాళ్లను నిర్వహిస్తూ వారి మొక్కులను తీర్చుకుంటున్నారు. ఈ తిరునాళ్లకు గ్రామస్తులే కాకుండా జిల్లా నలుమూలల నుంచి మరియు కడప జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరవుతున్నారు. మూడేళ్లకు ఒకసారి జరిగే ఈ తిరునాళ్లకు కుటుంబ సభ్యులతో కలిసి వారి మొక్కులను మొక్కుకుంటూ హాజరవుతున్నారు. ఈ తిరునాళ్లు జిల్లా సరిహద్దు ప్రాంతమైన మర్రిపాడు మండలం సింగనపల్లి పంచాయితీ తిమ్మానాయుడుపేట గ్రామంలో ఆదివారం నిర్వహించారు. గత మూడు రోజుల నుంచి గ్రామంలోని గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం చివరి రోజు పొంగళ్ళు పొంగించి నైవేద్యాలు సమర్పించారు. ఈ తరుణంలో కంపను తొక్కే భక్తులు ఉపవాసం ఉండి జాలి కంపపై తమ కోర్కెలు నెరవేర్చమని కోరుతూ కంపపై బోర్లున దొర్లారు. ఈ విచిత్రమైన తిరునాళ్లను చూసేందుకు వేలాది సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఏది ఏమైనాప్పటికీ మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ కంప తిరుణాళ్ళు గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.






కడప మహానాడు విజయవంతంపై సర్వేపల్లి నియోజకవర్గ నేతలతో ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, పరిశీలకులు డాక్టర్ నూకసాని బాలాజీ సమీక్షించారు. వేదాయపాళెం క్యాంప్ కార్యాలయంలో బాలాజీకి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆత్మీయ ఆహ్వానం పలికారు. మండలాల వారీగా నాయకులతో సమీక్ష జరిపి, మహానాడు విజయవంతంపై సోమిరెడ్డి, బాలాజీ పలు కీలక సూచనలు చేశారు.

**– నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పిడతా పోలూరు గ్రామ పంచాయతీ దళితవాడలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. హనుమాన్ జయంతి మహోత్సవంలో భాగంగా ఆదివారం రాత్రి ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయకర్తలగా బద్దెల లక్ష్మీనారాయణ, వరలక్ష్మి దంపతులు వ్యవహరించారు. భక్తిశ్రద్ధలు ఆచరిస్తూ పూజా కార్యక్రమాలు చేశారు. అదేవిధంగా భక్తులకు సొంత ఖర్చులతో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఉభయకర్తలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైద్య రంగంలో కిమ్స్ మరిన్ని విజయాలు సాధించాలి

*(మొదటి పేజీ తరువాయి)*

అని కొనియాడారు. కిమ్స్ హాస్పిటల్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు నమోదు చేయాలని, దేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించాలని ఆయన ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. దేశంలోని ఐదు రాష్ట్రాల్లో వైద్య సేవలు అందిస్తూ లక్షలాదిమంది ప్రాణాలకు కాపాడుతున్న కిమ్స్ హాస్పిటల్ మరిన్ని విజయాలు సాధించాలని





ఆకాంక్షించారు. కిమ్స్ హాస్పిటల్ విజయంలో కీలక పాత్ర పోషించిన హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అన్నదమ్ముల ఐకమత్యంతో ఇంతస్థాయికి చేరిందని వెల్లడించారు. ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యులుగా భావించడం వల్లే ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగారన్నారు. నెల్లూరులో ఎన్నో గుండెలకు ప్రాణం పోసిన వ్యక్తి శ్రీనివాసరాజు అని, అలాంటి వ్యక్తులు ఎంతో మంది కిమ్స్‌లో ఉన్నారని, వారందరి కృషితో హాస్పిటల్ ఈ స్థాయికి ఎదిగిందన్నారు.

## అధ్వానం.. పారిశుధ్యం

*(మొదటి పేజీ తరువాయి)*

చెత్త తరలింపు కార్యక్రమాలు కనిపించడం లేదని పలువురు అంటున్నారు. శానిటరీ సూపర్వైజర్‌లు కూడా శానిటేషన్‌పై పూర్తిగా పర్యవేక్షణ లేకపోవడంతో నగరంలో ఆశించిన రీతిలో పారిశుధ్యం మెరుగు పడడం లేదు. చాలాచోట్ల పారిశుధ్య అధ్వానంగా ఉంది.. చాలా డివిజన్లో శానిటేషన్ సిబ్బంది కొరత కూడా ఎక్కువగా ఉంది. నగరంలోని బుజబుజ నెల్లూరు ప్రాంతంలో పారిశుధ్య అధ్వానంగా ఉంది. ఎటు చూసినా పారిశుధ్యం లోపించి పలుచోట్ల దుర్గంధంగా ఉంది. ఆదివారం అయితే వార్డులోని పలుచోట్ల పారిశుధ్యం లోపించి ఆ ప్రాంతంలో నడవాలంటే ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇకనైనా అధికారులు శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

### జెండా మోసిన కార్యకర్తల

## రుణం తీర్చుకుంటాం



*(మొదటి పేజీ తరువాయి)*

స్వాగతం పలికారు. కార్యకర్తలతో ఎంతో ఆత్మీయంగా మాట్లాడిన ఆమె వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పొంగూరు షరణి మాట్లాడుతూ.. జరిగిన ఎన్నికల్లో మంత్రి నారాయణ కోసం జెండా పట్టి ఎవరైతే నిరంతరం కష్టపడ్డారో వారి రుణం తీసుకునేందుకు తాము ఎప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు పలు సమస్యలను తన దృష్టికి తీసుకు వచ్చారని వాటన్నిటిని పరిష్కరించేందుకు అంచెలంచలుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తల కృషి ఫలితమే మంత్రి నారాయణకి 10వ డివిజన్లో అత్యధిక మెజార్టీ తీసుకొచ్చేలా చేసిందన్నారు. అలాంటి కార్యకర్తల రుణం తీర్చుకునేందుకు నారాయణ కుటుంబం ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఇందుకు విశేషంగా కృషి చేస్తున్న తిరుమల నాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏ సమస్య వచ్చిన తమను కార్యకర్తలు సంప్రదించవచ్చని ఆమె భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు తిరుమల నాయుడుతో పాటు డివిజన్ అధ్యక్షులు వెంకటరావు, బూత్ కన్వీనర్ గురు ప్రసాద్, మల్లి కార్జున, శ్రీనివాస్ యాదవ్, హరి, బాబు, రమేష్, రవి, టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలంరెడ్డి వెంకురెడ్డి ద్వితీయ వర్ధంతిలో వేమిరెడ్డి దంపతులు





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తండ్రి, పోలంరెడ్డి దినేష్ రెడ్డి తాత పోలంరెడ్డి వెంకురెడ్డి ద్వితీయ వర్ధంతి కార్యక్రమానికి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొని నివాళులర్పించారు. వెంకురెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. పోలంరెడ్డి వెంకురెడ్డి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆయన కుటుంబానికి సంఘీభావం తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కొద్దిసేపు మాట్లాడారు.

# ఆత్మకూరులో కోలాహలంగా హనుమాన్ శోభాయాత్ర

- వేలాదిమందితో బైక్‌ర్యాలీ
- జైశ్రీరామ్, జైహనుమాన్ నినాదాలతో దద్దరిల్లిన పట్టణం
- ఎటుచూసినా కాషాయమయం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో ఆదివారం అత్యంత ఘనంగా, కోలాహలంగా భారీఎత్తున శ్రీశ్రీశ్రీ హనుమాన్‌శోభాయాత్రా కార్యక్రమాన్ని భక్తమండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ యాత్ర నిర్వహణకోసం ఉత్సవకమిటీ ప్రతినిధులు, భక్తులు 10రోజులుగా పట్టణంలోని వాడవాడలా, నియోజకవర్గంలోని ఆత్మకూరు, చేజర్ల, అనంత సాగరం, మర్రిపాడు, సంగం, ఏఎస్‌పేట మండలాల్లో ముమ్మరంగా పర్యటించి అందరూ పాల్గొనాలని ఆహ్వానించారు. పట్టణమంతా ఫ్లెక్సీలు, కాషాయ జెండాలతో రెపరెపలాడించారు. ఆదివారం మధ్యాహ్నం నెల్లూరు-ముంబాయి రహదారిపై ఆత్మకూరు బైపాస్‌రోడ్డు జంక్షన్‌లోని శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంవద్ద నుండి పట్టణంలోని రవితేజ కళ్యాణమండపం వద్దకు చేరుకొని అక్కడ ప్రత్యేక పూజలనంతరం శోభాయాత్ర ప్రారంభించారు. వేలాదిమంది వయోబేధం, పార్టీలు, కులమతాలకతీతంగా హిందువులు మోటర్‌సైకిళ్ళపై సాంప్రదాయ కాషాయదుస్తులు, టోపీలు, జెండాలతో శోభాయాత్రలో పాల్గొన్నారు. ముందుబాగాన గుర్రాలరథంపై శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు, ఆంజనేయుడు విగ్రహాలను, చిన్నారుల వేషధారణలను ఏర్పాటుచేసి కొనసాగించారు. అడుగడుగునా కోలాహలంగా పెద్దఎత్తున కోలాటాలు, డిజె సౌండ్‌లతో బాణాసంచామోతలతో శోభాయాత్రను సాగించగా అడుగడుగునా భవంతులపైన చేరిన పలువురు యాత్రలోని వారిపై పూలవర్షం కురిపించసాగారు. రవితేజ కళ్యాణ మండపం వద్ద నుండి త్రికోటేశ్వర కళ్యాణ మండపం, వైశ్యాబజార్, సత్రంసెంటర్, మేదరవీధి, కృష్ణమందిరం సెంటర్, ఏకలవ్య నగర్‌ల మీదుగా సోమశిల రోడ్డు సెంటర్‌కు చేరుకొని అక్కడ నుండి ఎల్‌ఆర్‌పల్లి మీదుగా స్పార్క్‌సిటి వద్దకెళ్ళి అక్కడనుండి ఎల్‌ఆర్‌పల్లి, బిఎస్‌ఆర్ సెంటర్, జె.ఆర్.పేట, మున్సిపల్ బస్టాండుల మీదుగా రవితేజ కళ్యాణ మండపం వద్ద ముగించారు. పట్టణమంతా కాషాయమయం కావడంతోపాటు జైశ్రీరామ్, జైహనుమాన్ అంటూ నినాదాలతో పట్టణం దద్దరిల్లింది. ఈ శోభాయాత్రను అత్యంత భక్తిశ్రద్ధలతో



అందరిమేలుకోరుతూ నిర్వహించారు. వేలాదిమందికి స్థానిక శ్రీ సాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్, నిత్యాన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి అత్యంత రుచికరమైన అన్నప్రసాదవితరణ గావించారు. ఈ యాత్రను వీధులవెంబడి అందరూ తమ ఇళ్ళవద్ద చేరుకొని తిలకించసాగారు. యాత్రలో స్వాముల విగ్రహాలకు నైవేద్యాలు సమర్పించారు. ఈయాత్రలో ఆత్మకూరు పట్టణం, ఆత్మకూరు, ఏఎస్‌పేట, అనంతసాగరం, మర్రిపాడు, సంగం, చేజర్ల తదితర మండలాలకు చెందిన హిందువులు పాల్గొన్నారు.







# ఆత్మకూరుకు ఆటోనగర్ హుళక్కేనా

- రోడ్డుపైనే మరమ్మత్తులు సాగాల్సిందేనా
- జనాలకు పాట్లు యధావిధేనా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఆటో కార్మికులు 16సంవత్సరాలుగా అరిచిగీపెడుతున్నా ఆటో నగర్ కల కలగానే మిగలడం, శంఖుస్తాపన చేసినా అతీగతీ లేకపోవడంతో ఆత్మకూరు పట్టణంలో వారి అవస్థలు వర్ణనాతీతంగా ఉండగా జనాలకు అసౌకర్యం కూడా అదేతరహాలో ఉంది. రోడ్డుకిరువైపులా వాహనాలను నిలిపి మరమ్మత్తులు చేసుకుంటుండగా ఆమార్గాన వెళ్లే ప్రజలు మాత్రం తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. ఎన్నిదపాలు ఈవిషయమై మేజర్‌న్యూస్ అధికారుల దృష్టికి, పాలకుల దృష్టికి తీసుకెళ్ళినా స్పందన కరువైంది. ఇక ఆటోనగర్ హుళక్కేనా, రోడ్డుపైనే వాహనా మరమ్మత్తులు సాగాల్సిందేనా, గతంలో చేసిన పోరాటాలు వృధాయేనా, భూమిపూజ చేసినా ఫలితం శూన్యమేనా, ప్రజల అగచాట్లు కొనసాగాల్సిందేనా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఆత్మకూరు నడిబడ్డున బిఎస్‌ఆర్ సెంటరు నుండి మండలపరిషత్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్యూఎస్, ఎంయివో, ఎక్సైజ్, వెలుగు, ఎన్‌ఆర్‌యిజిఎస్, తదితర కార్యాలయాలు, ప్రభుత్వ జూనియర్ కాలేజి, హైస్కూలు, బాలికోన్నత పాఠశాల, వివిద ప్రవేటు విద్యాసంస్థలకు వెళ్ళే రహదారికి ఇరువైపులా ఆటోవర్క్‌షాపులను కార్మికులు ఏర్పాటు చేసుకొని తమ బ్రతుకు దెరువు అనాదిగా సాగిస్తున్నారు. ఈమార్గంలో వాహనాలను నిత్యం రోడ్డుపై అడ్డంగా పెట్టి మరమ్మత్తులు చేస్తుంటారు. అదీగాక వెల్డింగ్ పనులు కూడా చేస్తుంటారు. ఈపరిస్థితి అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, క్రిస్టియన్‌పేట, మేదరవీధి తదితర ప్రాంతాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడుతుండేవారు. వెల్డింగ్ పనుల వలన కళ్ళకు ఇబ్బందికలుగుతందని కూడా ఆందోళన చెందుతుండేవారు. 15సంవత్సరాల క్రితం స్థానిక నాయకుడు, ఆటోకార్మికసంఘ గౌరవాధ్యక్షుడు, నేటి మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి కార్మికులతో కలిసి ఆటోనగర్ సాధనకై పోరాటాలు సాగించారు. ఆటోనగర్‌కు ప్రత్యేకంగా స్థలం శివార్లలో కేటాయించాలని అనేకదపాలు రాస్తారోకోలు, ధర్నాలు, తదితర ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించారు. అనేక మంది తహశిల్దార్లు హామీలిచ్చినా అమలుకు నోచుకోనందున సూరా ఆధ్వర్యంలో నిరాహారదీక్షలు కూడా చేపట్టగా అధికారులు హామీలిచ్చి





విరమింపజేశారు. కాగా 2016-17ల ఆర్థికశాఖ మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఏపిఐఐసి చైర్మెన్ పి.కృష్ణయ్య తదితరులు నెల్లూరు-ముంబాయి రహదారిపై ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నరసాపురం సమీపంలో ఆటోనగర్ ఏర్పాటుకు స్థల పరిశీలన గావించారు. రెండుదపాలు అధికారులు, ఆటో కార్మికులతో ఈస్థలాన్ని పరిశీలించి ఇక్కడే ఆటోనగర్ కేటాయించేలా నిర్ధారించారు. ఈప్రతిపాదన గురించి మళ్ళీ పట్టించుకోనందున మరుగునడింది. 2017 లోనే ఈ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ బల్లినేని కృష్ణయ్యనాయుడు దృష్టికి ఆటోనగర్ విషయం తీసుకెళ్ళారు. దాంతో అధికారులతో ప్రతిపాదిత స్థలంలో ఆటోనగర్ ఏర్పాటుకు భూమిపూజ కూడా నిర్వహించారు. ఆటోనగర్ వచ్చేసిందోచ్ అంటూ హడావిడి చేశారు. కానీ అనంతరం ఆటోనగర్ అంశమే అందరూ మరిచారు. కానీ ఆత్మకూరు పట్టణంలో బిఎస్‌ఆర్‌సెంటరు నుండి తిప్పమీదకు వెళ్లే ప్రాధాన్యత కలిగిన రహదారి అంచునే ఆటోదుకాణాలు, రోడ్డు మీదనే వాహనాలు, మరమ్మత్తులుతో అన్నివర్గాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఆటోనగర్ ఏర్పాటైతేనే కార్మికులకు సౌకర్యంగా ఉంటుంది, జనాల అవస్తలు తొలుగుతాయని, అందుకు నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం దృష్టి సారించాలని సర్వత్రా కోరుతున్నారు. ఇలాంటి అంశాలను ప్రాధాన్యతాక్రమంగా ప్రభుత్వం పరిగణించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాగా నాడు ఆటోనగర్‌కు స్థలాన్ని గుర్తించిన ఆనం రామనారాయణరెడ్డి ప్రస్థుతం ఆత్మకూరు శాసనసభ్యులుగా, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రిగా ఉండడం, ఆయన ఇక్కడ అభివృద్ధికి మారుపేరుగా ఉండడంతో అందరిలో ఆశలు చిగురిస్తున్నాయి. ఆయన పట్టించకుంటే తప్పకుండా ఆటోనగర్ ఏర్పాటు ఖాయమంటూ ఆశగా ఎదురు చూస్తున్నారు.

# దేశంలోనే ది బెస్ట్ స్కూల్‌గా వీఆర్‌సీని మారుస్తున్నాం..





## మంత్రి నారాయణ కుమార్తె షరణి వెల్లడి

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** దేశంలోనే ది బెస్ట్ మోడల్ స్కూల్‌గా వీఆర్ పాఠశాలను తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ కుమార్తె షరణి తెలిపారు. నెల్లూరు నగరంలోని విఆర్సీ మైదానంలో చేపడుతున్న స్కూల్ ఆధునీకరణ పనులను పొంగూరు షరణి ఆదివారం పరిశీలించారు. పనుల్లో మరింత వేగం పెంచాలని ఎస్సీసీ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా షరణి మీడియాతో మాట్లాడారు. మా నాన్న నిరుపేద కుటుంబం నుంచి వచ్చారని, ఆ పేదల కష్టాలు ఆయనకు బాగా తెలుసన్నారు. ఎన్నికల సమయంలో పేద పిల్లల పరిస్థితి చూసి మాట ఇచ్చారని.. ఆ మాట ప్రకారమే పనులు శరవేగంగా చేస్తున్నారన్నారు. 1975లో పురుడుపోసుకున్న వీఆర్ హైస్కూల్‌ని వైఎస్సార్సీపీ మూసేసిందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు మూతపడ్డ వీఆర్ హై స్కూల్‌ని ఓపెన్ చేసేందుకు ఎంచుకొన్నారని.. ప్రతీ పేద విద్యార్థికీ నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో మంత్రి నారాయణ ముందుకు వెళుతున్నారన్నారు. స్కూల్ ఆధునీకరణ పర్యవేక్షణ బాధ్యతలు తనకు అప్పగించారన్నారు. జూన్ 12న స్కూల్ ప్రారంభమౌతుందని. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించబోతున్నామన్నారు. దేశంలోనే బెస్ట్ స్కూల్‌గా తీర్చిదిద్దాలన్నదే మా నాన్న సంకల్పమని ఆమె వెల్లడించారు. ఎస్సీసీ సిబ్బంది పనులను వేగంగా చేస్తున్నారని, సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన పి4 కింద కొంతమంది విద్యార్థులను దత్తత తీసుకుంటున్నానని ఆమె తెలిపారు. రోబోటిక్ లాబ్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, నూతన టెక్నాలజీని ఏర్పాటు చేస్తున్నారని.. వీఆర్‌సీ హై స్కూల్‌ను రోల్ మోడల్‌గా నిలబెట్టి మాట నిలబెట్టుకుంటామని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు.

# వరూథినీ ఏకాదశీ మహిమ

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** వైశాఖమాసం కృష్ణపక్షంలో వచ్చే వరూథినీ ఏకాదశీ మహిమ శ్రీకృష్ణధర్మరాజ సంవాదంగా భవిష్యోత్తర పురాణంలో వర్ణించబడింది. ఒకసారి ధర్మరాజు శ్రీకృష్ణభగవానునితో 'వాసుదేవా! నీకు నమస్కారం. వైశాఖమాసం కృష్ణపక్షంలో వచ్చే ఏకాదశిని గురించి, దాని నామ మహిమలను గురించి నాకు వివరించవలసింది' అని అన్నాడు. దానికి శ్రీకృష్ణుడు సమాధానమిస్తూ ఇలా అన్నాడు. 'రాజా! ఆ ఏకాదశి పేరు వరూథినీ ఏకాదశీ. అది ఇహపరాలలో మనిషికి పరమసౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది. ఆ ఏకాదశి వ్రతపాలనం ద్వారా మనిషి నిరంతర సుఖాన్ని పొందుతాడు. తన పాపం నశించగా అతడు అత్యంత సౌభాగ్యవంతుడౌతాడు. ఆ వ్రతపాలనచే అభాగ్యురాలైన సతి భాగ్యవంతురాలు అవుతుంది. పురుషుడు ఇహపరాలలో సుఖసమృద్ధులు పొందుతాడు, వారు జన్మ మృత్యువుల వలయం నుండి బయట పడతారు, సమస్తపాపం నశించగా వారు భగవద్భక్తిని పొందుతారు. మాంధాత ఆ ఏకాదశీ వ్రతపాలన ద్వారానే ముక్తుడయ్యాడు. ధుంధుమారుని వంటి ఎందరో రాజులు ఆ వ్రతపాలన ద్వారా మోక్షాన్ని పొందారు. వరూథినీ ఏకాదశి



వ్రతాన్ని ఆచరించడంవల్ల మనిషి పదివేల సంవత్సరాల తపఃఫలాన్ని పొందగలుగుతాడు. కురుక్షేత్రంలో సూర్యగ్రహణసమయంలో నలభై కిలోల బంగారాన్ని దానం చేస్తే వచ్చే పుణ్యఫలం కేవలం ఆ వరూథినీ ఏకాదశీ వ్రతపాలనం ద్వారా మనిషి సాధించగలుగుతాడు'. 'ఓ రాజోత్తమగా! అశ్వదానం కన్నను గజదానం శ్రేష్ఠమైనది. భూదానం గజదానం కన్నను శ్రేష్ఠమైనది. తిలాదానం భూదానం కన్నను శ్రేష్ఠం. సువర్ణదానం తిలాదానం కన్నను, అన్నదానం సువర్ణదానం కన్నను శ్రేష్ఠములైనవి. నిజానికి అన్నదానం కంటే శ్రేష్ఠమైన దానం ఇంకొకటి లేనేలేదు. ఓ రాజశ్రేష్ఠుడా! అన్నదానంచే మనిషి పితృదేవతలను, దేవతలను, సకలజీవులను సంతృప్తి పరుపగలుగుతాడు. కన్యాదానం అన్నదానంతో సమానమని పండితులు చెబుతారు. అన్నదానం గోదానంతో సమానమని సాక్షాత్తుగా భగవంతుడే చెప్పాడు. అంతేగాక దానాలు అన్నింటిలోను ఇతరులకు జ్ఞానదానం చేయుట అత్యున్నతమైన దానం' నియమనిబంధనలననుసరించి వరూధినీ ఏకాదశి వ్రతాన్ని పాటించే వ్యక్తి సమస్త పాపదూరుడై పరమగతిని పొందుతాడు. ఆ ఏకాదశి రోజున మేల్కొని ఉండి జనార్దనుని (శ్రీకృష్ణుని) సేవించేవాడు సమస్త పాపదూరుడై జీవిత చరమలక్ష్యాన్ని సాధిస్తాడు. ఈ ఏకాదశి మహిమను వినేవాడు, చదివేవాడు వేయిగోవుల దానఫలితాన్ని నిక్కంగా పొందుతాడు, పాపముక్తుడై అతడు విష్ణుపదాన్ని చేరుకుంటాడు.'

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఆదివారం రవి నర్సింగ్ హోమ్ వైద్యశాల వద్ద కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటీవల పదో తరగతి ఫలితాల్లో కావలి పట్టణంలో అత్యధిక మార్కులు ప్రథమ, ద్వితీయ రాంకులు సాధించిన విద్యార్థులకు అదేవిధంగా కావలి పట్టణ స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు అలాగే ఇంటర్ సెకండియర్ ఫైనల్ ఫైనల్ ఇయర్‌లో సబ్జెక్టుల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు కావలి పట్టణ జేబీవీ శాఖ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహక బహుమతులు అందించుటకు కార్యవర్గం సమావేశమై తీర్మానించినది. అదేవిధంగా రాబోయే నీట్ ఎంసెట్ పోటీ పరీక్షల్లో అత్యధిక మార్కులతో ర్యాంకులను సాధించిన విజేతలకు కూడా జేవీవీ సత్కరించుటకు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ కోశాధికా



రెడ్డి సుబ్బరామ శర్మ, జిల్లా జేవీవీ ఉపాధ్యక్షులు పి.జానకిరామ్, జేవీవీ పట్టణ ఉపాధ్యక్షులు కందికట్టు నారాయణ, శ్రీకర్ల, వెంకయ్య, కే.హరినారపురెడ్డి సంయుక్త కార్యదర్శి ఎంవీఎన్ ప్రసాద్, కే.జాన్ తదితరులు పాల్గొన్నారు.

## దామిశెట్టి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ



**కావలి, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఇంటలెక్చువల్ ఫోరం జనరల్ సెక్రెటరీ దామిశెట్టి సుధీర్ నాయుడు తండ్రి దామిశెట్టి శ్రీనివాస నాయుడు ఇటీవల మృతి చెందడంతో ఆదివారం పట్టణంలోని దామిశెట్టి సుధీర్ నాయుడు నివాసానికి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చేరుకొని వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస నాయుడితో తనకున్న అనుబంధాన్ని చంద్రశేఖర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. దామిశెట్టి శ్రీనివాస నాయుడు డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి విద్యా రంగానికి ఎన్నో సేవలు అందించారని, అలానే రాజకీయంగా అనేక ఉన్నత పదవులు అధిరోహించి ఆ పదవులకే గౌరవాన్ని తెచ్చిన వ్యక్తి అని, రెడ్ క్రాస్ పరంగా కూడా వారి సేవలను కొని ఆడారు.

## ద్వితీయ వర్ధంతికి హాజరైన చైర్మన్ మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వారి తండ్రి పోలంరెడ్డి దినేష్ రెడ్డి తాత స్వర్గీయ పోలంరెడ్డి వెంకురెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఆంధ్ర రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు. ఈ సందర్భంగా పోలంరెడ్డి వెంకురెడ్డి వారి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని ఆయన కుటుంబ తెలియజేశారు.

### చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌లో

## మెగా వైద్య శిబిరం

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్థానిక సరస్వతి నగర్ లోని చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌లో అధినేత ఎస్వీ రమేష్ బాబు ఆధ్వర్యంలో చెన్నై హాస్పిటల్ పాలి క్లినిక్స్ ప్రారంభం సందర్భంగా ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడంపై ఎమ్మెల్యే రమేష్ బాబును అభినందించారు. చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ స్థాపించి 13 ఏళ్ళు పూర్తి చేసుకొన్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్ పి. డాక్టర్ శ్రీధర్ రెడ్డి, కీళ్ళు ఎముకలు, నరాల చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ నిఖిలా రెడ్డి పుట్టా, చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ జి. ఇందిరా, ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ పి.రవి, డాక్టర్ ఎన్ రాజరాజేశ్వరి ఉచిత సేవలు అందించారు. షుగరు, బీపి, ఈసిజి, ఏకో కన్సల్టేషన్ ఉచితంగా నిర్వహించారు. సుమారు 400 మంది ప్రజలకు ఉచితంగా సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో చెన్నై హాస్పిటల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ సిబ్బంది, మిత్ర బృందం పాల్గొన్నారు.

# అందరం ఒకచోట కలవడం ఆనందదాయకం





## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఎన్నో సంవత్సరాలుగా ఎక్కడో తమ తమ పనులు చేసుకుంటూ ఒకే చోట ఇప్పుడు కలవడం ఆనందదాయకంగా ఉందని పూర్వ విద్యార్థుల మనోభావాలను వ్యక్తం చేశారు. ఆదివారం వింజమూరు మండలం గుండెమడగల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆనందదాయకంగా జరిగింది. 2000-01 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి విద్యార్థులు ప్రస్తుతం దేశ విదేశాలలో ఉద్యోగాలు ఉపాధి కల్పించుకొని తమ తమ జీవనాన్ని సాగిస్తున్నారు. వారందరూ ఒక అభిప్రాయానికి వచ్చారు. పూర్వ విద్యార్థులందరూ ఒకచోట కలవాలని పరస్పరం అభిప్రాయాలను ఆలోచనలను సంతోషాలను పంచుకోవాలని అభిప్రాయంతో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పేరుతో ఒక చోట చేరారు. ఎంతో సంతోషంగా సాగిన ఈ కార్యక్రమంలో పలువురు తమ తమ అనుబంధాన్ని అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ ఏ విధంగా ఉన్నత పాఠశాల విద్య సాగిందో తెలియజేసుకున్నారు. ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని విద్యార్థులుగా ఆరోజు పడిన కష్టాలను సమస్యలను గుర్తు చేసుకుంటూ ఒకరికి ఒకరు పంచుకున్నారు. పాఠశాల విద్య సమయంలో వారు పొందిన అనుభూతిని అనుభవాలను తెలియజేశారు. పలువురు ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో ఉన్న బంధాన్ని అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమం అంతా ఆనందంగా గడిచింది ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు ఉన్నారు.

# రోబోటిక్ శస్త్ర చికిత్సను సద్వినియోగ పరచుకోండి





**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రోజురోజుకు పెరుగుతున్న సాంకేతిక పరమైన వైద్య విధానాలను అందిస్తుంది వైద్య లోకం ఇలాంటి అధునాతన వైద్యాన్ని ప్రజలు అందుకొని సద్వినియోగ పరుచుకోవాలని అపోలో ఆర్థోపెడిక్ సీనియర్ కన్సల్టెంట్ సిహెచ్ వివేకానంద రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక మాశిలమని వైద్యశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో ఫ్లోరైడ్ సమస్య ఎక్కువగా ఉన్నందున ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎక్కువగా నొప్పుల మాత్రలను తీసుకోవడం వల్ల కిడ్నీలపై ప్రభావం చూపుతోందని అందుచేత కిడ్నీ సమస్యలు ఎక్కువవుతున్నామన్నారు. అంతేకాకుండా మోకాళ్ల నొప్పులు మోకాళ్ల అరుగుదల తదితర వ్యాధులు ఇలాంటి వ్యాధులకు ప్రస్తుతం రోబోటిక్ శస్త్ర చికిత్స అందుబాటులో ఉందన్నారు. ఈ శస్త్ర చికిత్స ద్వారా మోకాటి చిప్పలు మార్చడం కానీ కీళ్లు మార్చడం కానీ సులభంగా అతి తక్కువ ఖర్చుతో చేయవచ్చన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఎక్కువగా పేదరికంలో ఉంటారని అపోలో అనగానే ఎక్కువ ఖర్చవుతుంది అనే అపోహలో ఉన్నారు. తొలగించేందుకు అతి తక్కువ ఖర్చులో సాంకేతికపరమైన విధానంలో శాస్త్ర చికిత్సలు చేయించి ఆరోగ్యవంతంగా ఉండేందుకు కృషి చేస్తున్నామన్నారు. రోబోటిక్ శస్త్ర చికిత్స జరిగిన వారికి జీవన ప్రమాణం కొంతమేర మెరుగుపడుతుందని ఆయన తెలిపారు. కాబట్టి ఇప్పటివరకు వందమందికి పైగా మోకాటి చిప్పల మార్పిడి జరిగిందన్నారు. కాబట్టి తక్కువ ఖర్చుతో జరిగే ఇలాంటి చికిత్సలను సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. అనంతరం డాక్టర్ కె.మాశిలమని మాట్లాడుతూ.. ఈ ప్రాంత వాసుల ఆరోగ్య సంక్షేమం కోసం పిలిచిన వెంటనే ఈ ప్రాంతానికి ప్రతి నాలుగవ ఆదివారం వస్తున్నారని పేద ప్రజలు సద్వినియోగ పరచుకోవాలని ఆయన కోరారు. అంతేకాకుండా ప్రస్తుతం కరోనా వస్తుందని అపోహలు ప్రజల్లో ఉన్నాయని, అది తీవ్రతరం కాదని సాధారణంగా వచ్చే జలుబు దగ్గు లాగా ఉంటాయని ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్, స్నేహ, ప్రీతిక, నిర్మల, అపోలో సిబ్బంది సతీష్, వైద్యశాల సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

# వైద్యశాల దశ వార్షికోత్సవ వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని మాశిలామని వైద్యశాల ప్రారంభించి నేటికి 9 వసంతాలు పూర్తి చేసుకుని పదో వసంతంలోకి ప్రవేశిస్తుందని వైద్యాధికారి కె.మాశిలామని తెలిపారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ కేకును కట్ చేసి కుటుంబ సభ్యులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అపోలో వైద్యశాల సీనియర్ ఆర్థోపెడిక్ కన్సల్టెంట్ సిహెచ్ వివేకానందరెడ్డి హాజరయ్యారు. సందర్భంగా ఆయనను శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 9 వసంతాలు పూర్తిచేసుకుందని పదవ వసంతంలోకి ప్రవేశించిందన్నారు. అప్పటినుండి ఎంతో మంది పేదలకు వైద్య సేవలు అందించానని ఆయన తెలిపారు. ముఖ్యంగా చిన్న పిల్లల వైద్య సేవలు వేసక్టమీ ఆపరేషన్లు మొదలైనవి ఎన్నో చేశానని అందరూ సుఖవంతంగా ఉన్నారన్నారు. వింజమూరు పరిసర ప్రాంతాల ప్రజలకు మాత్రమే కాకుండా దూర ప్రాంతాలైన చిత్తూరు కడప హైదరాబాదు నెల్లూరు ఇతర రాష్ట్రాల నుండి కూడా ఇక్కడికి వచ్చి చిన్న పిల్లలకు వైద్యం చేయించుకుంటున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా పేద ప్రజలకు వారి స్థితిగతులు అనుసరించి వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్ స్నేహ, ప్రీతిక, నిర్మల, వైద్యశాల సిబ్బంది, రోగులు తదితరులు పాల్గొన్నారు.

### తిరుమలలో నమాజు చేసిన

# వ్యక్తిపై కేసు నమోదు చేయాలి

## ▸ బీజేపీ నేత మిడతల రమేష్ డిమాండ్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తిరుమలలో నమాజు చేసిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేయడం హర్షనీయం. తిరుమల పవిత్రతను అన్యమతస్తుల నుండి కాపాడేందుకు కటిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. తిరుమలలో పనిచేస్తున్న అన్య మతస్తులను ఇతర విభాగాలకు బదిలీ చేయాలని టిటిడి నిర్ణయించడం శుభ పరిణామంగా భావిస్తున్నాము. ఈ తరుణంలో ఒక ముస్లిం నమాజ్ చేయడం. నమాజు చేసుకోవచ్చనీ మరొకరు సలహా ఇవ్వడం వెనుక రాజకీయ కోణం ఉందేమోనన్న సందేహాలు కలుగుతున్నాయి. సలహా ఇచ్చిన వ్యక్తి పై కూడా కేసు నమోదు చేయాలని మిడతల రమేష్ డిమాండ్ చేశారు. శ్రీవారి పాలకమండలి ఆదేశాలకు విరుద్ధంగా తిరుమలలో నమాజ్ చేయడం ఎంత తప్పో. ఆ వ్యక్తికి సలహా ఇవ్వడం కూడా అంతే అపవిత్ర కార్యం. సలహా ఇచ్చిన వ్యక్తి నమాజు చేసే సమయంలో వీడియో చిత్రీకరణ చేశాడని ప్రచారం జరుగుతుంది. తిరుమల అపవిత్రతకు కృషిచేసిన అతనీపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని మిడతల రమేష్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# మజ్జిగ ప్యాకెట్లను అందజేసిన జనసేన నాయకులు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** మండుతున్న వేసవిలో బాట సారులకు ప్రయాణికులు వివిధ పనులపై వచ్చే ప్రజలకు ఎండ తీవ్రతలో కొంత ఉపశమహనం కలిగించే విధంగా నెల్లూరు నగరంలోని ఆమని గార్డెన్ ఎదుట గత 43 మూడు రోజులనుంచి జనసేన పార్టీ నాయకుడు టిడ్కో చైర్మన్ వేముల పాటి అజయ్ కుమార్ సూచనలతో జనసేన సీనియర్ నాయకుడు నూనే మల్లి ఖార్జున యాదవ్ చలివేంద్రను ఏర్పాటు చేసి మజ్జిగను అందజేస్తున్నారు. ప్రతిరోజు ఈ కార్యక్రమంను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా మల్లి ఖార్జున యాదవ్ మాట్లాడుతూ.. వేసవిలో ప్రజల దాహర్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రం వేసవి కాలం మొత్తం కొనసాగుతుందాన్నారు.

# కనుపూరు గ్రామంలో మట్టి తవ్వకం వివాదం

## ▸ కుటుంబ సభ్యులపై దాడి..

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** మండలంలోని కనుపూరు గ్రామంలో మట్టి తవ్వకంపై చోటుచేసుకున్న వివాదం ఘర్షణకు దారితీసింది. ఈ సంఘటనలో ఇద్దరు వ్యక్తులు ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సభ్యులపై దాడి చేసిన ఘటన 25మే 2025న వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన జి.రవి అనే వ్యక్తి తన కుటుంబంతో కలిసి జీవిస్తున్నాడు. మట్టి తవ్వకానికి సంబంధించిన వివాదం నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన కొత్తగుంట సత్యం, కంకురు వేంగయ్య అనే ఇద్దరు వ్యక్తులు రవి కుటుంబ సభ్యులపై కక్షతో దాడికి దిగారు. ఈ దాడిలో సత్యం కర్రతో రవిని తల ఎడమ వైపున కొట్టి రక్తగాయానికి కారణమయ్యాడు. తీవ్రగాయాల నేపథ్యంలో రవిని అంబులెన్స్ ద్వారా నెల్లూరు ప్రభుత్వ డీఎస్ఆర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అంతేకాకుండా వేంగయ్య రవితోపాటు ఉన్న ఆయన తల్లి జి.సుబ్బమ్మను దూషించి, ఆమె వెంట్రుకలను పట్టుకుని నేలపై తోసిపారేశాడు. తన తల్లిని రక్షించేందుకు వచ్చిన రవిపుత్రుడు అక్షయ్ కుమార్‌ను కూడా వేంగయ్య కర్రతో కొట్టాడు. అయితే సుబ్బమ్మ, అక్షయ్‌కు చిన్నపాటి గాయాలే సంభవించాయి. కావున వారు ఆసుపత్రిలో చేరలేదు. చికిత్స అనంతరం కుటుంబ సభ్యులతో చర్చించిన రవి, వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# 30వ డివిజన్ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి నాయకత్వంలో గ్రౌండ్ లెవల్లో క్రింది స్థాయిలో ఉండే కార్యకర్తలు నుండి ప్రతి ఒక్క నాయకుడిని కూడా సమన్వయ పరచి ప్రతి ఒక్కరినీ కలుపుకునిపోతూ ఎంతో ఉత్సాహంగా పార్టీని చాలా పటిష్టంగా బలోపేతం చేస్తూ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైసీపీ పార్టీని బలోపేతం దిశగా ఎంతో ముందుకు తీసుకెళ్తూ డివిజన్ కమిటీ ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. అదేవిధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం, చింతరెడ్డిపాళెంలోని నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి నివాసం నందు 30వ డివిజన్ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనం విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మన పార్టీ కోసం పని చేసే వాళ్ళు ఎవరైనా సరే ఎంత చిన్న స్థాయి కార్యకర్త అయినా ఎంత చిన్న నాయకుడు అయినా సరే పార్టీ కోసం నిజంగా నిజాయితీగా కష్టపడి పని చేస్తే వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకుడికి మరియు ప్రతి కార్యకర్తకి పార్టీ పదవి వచ్చేలా చూస్తానని,అధికారం కోసమో డబ్బు కోసం,బెదిరింపులకు భయపడే వారో లేక డబుల్ గేమ్ డ్రామాలు ఆడే వారు నాకు మన పార్టీ కి అవసరం లేదు జగన్మోహన్ రెడ్డి అంటే అభిమానం,పార్టీ పట్ల క్రమశిక్షణతో ఉండే వాళ్ళు అంటే నేను ఎక్కువగా ప్రేమిస్తాను పార్టీ అంటే అభిమానం ఉండే ప్రతి ఒక్కరికి నేను మీ కుటుంబ సొంత మనిషిగా మీకు నేను అండగా ఉంటానని తెలియజేశారు. అలాగే ఇంత వర్షంలో కూడా తడుస్తూ 30వ డివిజన్ నుండి ఇంతమంది నాయకులు కార్యకర్తలు వచ్చినందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతతో ధన్యవాదములు తెలియజేశారు. ఈ సమావేశంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 30వ డివిజన్ ఇన్‌చార్జ్‌గా వీరప్ప రెడ్డి నారాయణరెడ్డిని నియమించడం జరిగింది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని చాలా పటిష్టమైన పార్టీగా ప్రతి ఒక్క నాయకుడు మరియు ప్రతి కార్యకర్త 30వ డివిజన్‌లో పార్టీ బోలోపేతంకి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ లేబుర్ పరమేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్ రావు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ, ఎంప్లాయస్ అండ్ పెన్షనర్స్ విభాగ అధ్యక్షుడు కనకట్ల మోహన్ రావు ముదిరాజ్, రైతు విభాగ అధ్యక్షుడు ఆళ్ల మనోహర్ రెడ్డి, ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు వంశీకృష్ణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, 24వ డివిజన్ నాయకులు ఉడుత మురళి యాదవ్, 36వ డివిజన్ నాయకులు నరసింహారెడ్డి, 30వ డివిజన్ నాయకులు హరి రెడ్డి,వెంకట్ రెడ్డి, నారాయణరెడ్డి, రామిరెడ్డి, శ్రీకాంత్ మహిళా నాయకురాలు పి.వసంతమ్మ ఉమా మహేశ్వరి, భారతి, దుర్గ, బుజ్జమ్మ, కృపమ్మ, 30వ డివిజన్ కమిటీ నాయకులు, పార్టీ అనుబంధ విభాగ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్టు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఆదివారం బెంగళూరులో అరెస్ట్ చేశారు. సైదాపురంలోని రుస్తుం క్వార్జ్ లో జరిగిన అక్రమాలపై ఎ 4 ముద్దాయిగా ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. రుస్తుం క్వార్జ్ లో 250 కోట్లు రూపాయలకు పైగా క్వార్జ్ ని అక్రమంగా తరలించారని కేసు నమోదు చేసిన విషయం తెలిసినదే. ఇప్పటిదాకా పోలీసులు మూడుసార్లు కాకాణి గోవర్ధన్ రెడ్డికి నోటీసులు ఇచ్చిన పోలీసుల ఎదుట హాజరు కాకుండా ముందుగా హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. హైకోర్టులో కూడా కాకాణి కి చుక్కెదురు కావడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించడం జరిగింది . ఇక్కడ కూడా ఆయనకి బెయిల్ తిరస్కరించడంతో గత కొన్ని నెలల నుంచి అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు. దీంతో పోలీసులు గత రెండు నెలల నుంచి కాకాణి పట్టుకునేందుకు పోలీసు బలగాలను వివిధ రాష్ట్రాలకు పంపి గాలించడం జరిగింది. అయితే కాకాణి గోవర్ధన్ రెడ్డి పోలీసులకు అంతు చిక్కకుండా తప్పించుకుని తిరిగాడు. అంతే కాకుండా కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇతర దేశాలకు పారిపోకుండా లుక్ అవుట్ నోటీసులు కూడా జారీ చేయడం జరిగింది. దీంతో కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇతర దేశాలకు పారిపోవాలని ప్రయత్నించిన ఆయన ఆటలను సాగనివ్వకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఎట్టకేలకు పొదలకూరు పోలీసులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ణి బెంగళూరులో అరెస్టు చేసి రోడ్డు మార్గాన నెల్లూరుకు తీసుకుని వస్తున్నారు. దీంతో నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి కాకాణి అరెస్ట్ అనే సమాచారము తెలిసిన వెంటనే పెద్ద ఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా పార్టీ కార్యాలయం చేరుకున్నారు. అదేవిధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ప్రముఖ నాయకులు కాకాణి అరెస్ట్ నేపథ్యంలో తర్వాత జరిగే పరిణామాలపై నాయకులు సమా లోచనలు చేస్తున్నారు.

# ఆత్మకూరులో నాటి నుండి నేటి వరకు రాజకీయం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడినప్పటినుండి అధికదపాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించగా 3దపాలు ఇండిపెండెంట్లు విజయం సాధించడం విశేషం. ఈదపా ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిగా మాజీ మంత్రి, సీనియర్‌నేత ఆనం రామనారాయణరెడ్డి, వైసిపి అభ్యర్థిగా స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిలు పోటీచేయగా ఆనం రామ నారాయణరెడ్డి ఘన విజయం సాధించారు. ఆనం అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచగా విక్రం నిత్యం ప్రజల్లో తిరిగిననేతగా పేరుగాంచారు. ఇరువురి మద పోటీ మాత్రం రసవత్తరంగా ఉన్నా ఆనం విజయం కైవసం చేసుకున్నారు. ఆత్మకూరు నియోజకవర్గ చరిత్ర చూస్తే 1952లో ఈ నియోజకవర్గంలో ప్రప్రథమంగా ఎన్నికలు జరిగాయి. ఇప్పటివరకు 17దపాలు ఎన్నికలు జరుగగా 9దపాలు కాంగ్రెస్ అభ్యర్థులు, రెండు దపాలు తెలుగుదేశం అభ్య ర్థులు, 3దపాలు ఇండిపెండెంట్ అభ్యర్థులు, 3దపాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. బెజవాడ, ఆనం, మేకపాటి, తదితర పెద్దపెద్ద కుటుంబాలకు చెందిన వారు ఇక్కడ పోటీచేసి గెలుపొందగా అత్యధికంగా 3దపాలు శాసనసభ్యులుగా విజయం సాధించిన ఘనత డాక్టర్ బమ్మిరెడ్డి సుందరరామిరెడ్డికి దక్కింది. నాయకులు వైరైనా మేకపాటి కుటుంబానికి చెందిన నేతలు 3దపాలు, ఆనం కుటుంబానికి చెందిన నేతలు నాలుగుదపాలు శాసనసభ్యుల య్యారు. ఈ నియోజకవర్గంలో జాతీయపార్టీలను కాదని స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేసిన వారు 3దపాలు గెలుపొందారు. మరో నెలరోజుల్లో జరునున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆనం–మేకపాటి కుటుంబాలకు చెందిన నాయకులు పోటీచేయ నున్నారు. ఈదపా ఎన్నికల్లో సీనియర్ నేత, ఆనం కుటుంబానికి చెందిననేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామాత్యులుగా వ్యవహరించిన తాజా వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేయగా ఆయనపై తలవనితలంపుగా రాజకీయాల్లో ప్రవేశించిన స్వల్ప అనుభవంమాత్రమే కలిగిన, తాజా ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి కుటుంబానికి చెందిన మేకపాటి విక్రమ్‌రెడ్డి వైసిపి అభ్యర్థిగా పోటీచేశారు. ఇక్కడ మేకపాటి గౌతంరెడ్డి రెండు దపాలు వైసిపి తరపున పోటీచేసి గెలుపొంది రాష్ట్ర మంత్రిగా వ్యవహరిస్తూ ఆకస్మిక గుండెపోటుకుగురై మృతిచెందడంతో 2022లో జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన సోదరుడు మేకపాటి విక్రమ్‌రెడ్డి వైసిపి అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించి ఎమ్మెల్యేగా కొనసాగిన విషయం విధితమే. 2009లో ఇక్కడ శాసనసభ్యులుగా కాంగ్రెస్ తరపున విజయం సాధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామంత్రిగా పనిచేసిన ఆనం రామనారాయణరెడ్డి ఈదపా తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేశారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 18వ దపా సార్వత్రిక ఎన్నికలు నాలుగునెలలు క్రితం జరుగగా తాజా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి వైసిపి అభ్యర్థిగా, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేయగా ఆయనను ప్రజలు గెలిపించి అసెంబ్లీకి పంపారు. రామనారాయణరెడ్డికి 91,165 ఓట్లురాగా విక్రమ్‌రెడ్డికి 83,589 ఓట్లు లభించాయి. రామనారాయణరెడ్డి 7576 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించి అసెంబ్లీలోకి వెళ్ళడంతోపాటు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖా మంత్రిపదవిని కూడా చేపట్టి కొనసాగుతున్నారు.

| ఎన్నికలు జరిగిన సంవత్సరం | అభ్యర్థి | పార్టీ | వచ్చిన ఓట్లు | ఫలితం |
|---|---|---|---|---|
| 1. 1952 | జి.సి.కొండయ్య | ఇండినెండెంట్ | 20182 | విజయం |
| | జి.టి.నాయుడు | కాంగ్రెస్ | 10560 | ఓటమి |
| 2. 1955 | బెజవాడగోపాల్‌రెడ్డి | కాంగ్రెస్ | 25036 | విజయం |
| | జి.సి.కొండయ్య | ఇండిపెండెంట్ | 10922 | ఓటమి |
| 3. 1959 | ఆనం సంజీవరెడ్డి | కాంగ్రెస్ | 22380 | విజయం |
| | జి.సి.కొండయ్య | ఇండిపెండెంట్ | 22351 | ఓటమి |
| 4. 1962 | ఆనం సంజీవరెడ్డి | కాంగ్రెస్ | 31445 | విజయం |
| | పెళ్ళకూరు రామచంద్రారెడ్డి | ఇండిపెండెంట్ | 23249 | ఓటమి |
| 5. 1967 | పెళ్ళకూరు రామచంద్రారెడ్డి | ఇండి | 33394 | విజయం |
| | ఆనం సంజీవరెడ్డి | కాంగ్రెస్ | 29309 | ఓటమి |
| 6. 1972 | కంచర్ల శ్రీహరినాయుడు | కాంగ్రెస్ | 30349 | విజయం |
| | జి.సి.కొండయ్య | ఇండిపెండెంట్ | 25009 | ఓటమి |
| 7. 1978 | డాక్టర్ బి.సుందరరామిరెడ్డి | కాంగ్రెస్ | 36045 | విజయం |
| | జి.సి.కొండయ్య | జనత | 32807 | ఓటమి |
| | కంచర్ల శ్రీహరినాయుడు | రెడ్డి కాంగ్రెస్ | 13336 | ఓటమి |
| 8. 1983 | ఆనం వెంకటరెడ్డి | తెలుగుదేశం | 44287 | విజయం |
| | డాక్టర్ బి.సుందరరామిరెడ్డి | కాంగ్రెస్ | 30038 | ఓటమి |
| 9. 1985 | డాక్టర్ బి.సుందరరామిరెడ్డి | కాంగ్రెస్ | 46105 | విజయం |
| | ఎం.వెంకయ్యనాయుడు | బిజెపి | 45275 | ఓటమి |
| 10. 1989 | డాక్టర్ బి.సుందరరామిరెడ్డి | కాంగ్రెస్ | 48965 | విజయం |
| | కర్నాటి ఆంజనేయరెడ్డి | బిజెపి | 48631 | ఓటమి |
| 11. 1994 | కొమ్మి లక్ష్మయ్యనాయుడు | తెలుగుదేశం | 58591 | విజయం |
| | డాక్టర్ బి.సుందరరామిరెడ్డి | కాంగ్రెస్ | 40962 | ఓటమి |
| 12. 1999 | బల్లినేని కృష్ణయ్యనాయుడు | కాంగ్రెస్ | 55309 | విజయం |
| | కొమ్మి లక్ష్మయ్యనాయుడు | తెలుగుదేశం | 53185 | ఓటమి |
| 13. 2004 | కొమ్మిలక్ష్మయ్యనాయుడు | ఇండి.. | 43347 | విజయం |
| | బల్లినేని కృష్ణయ్యనాయుడు | బిజెపి | 38950 | ఓటమి |
| | డాక్టర్ బి.సుందరరామిరెడ్డి | కాంగ్రెస్ | 32686 | ఓటమి |
| 14. 2009 | ఆనం రామనారాయణరెడ్డి | కాంగ్రెస్ | 76907 | విజయం |
| | కొమ్మి లక్ష్మయ్యనాయుడు | తెలుగుదేశం | 58263 | ఓటమి |
| | షేక్ ఖాజావలి | ప్రజారాజ్యం | 8772 | ఓటమి |
| 15. 2014 | మేకపాటి గౌతంరెడ్డి | వైసిపి | 91686 | విజయం |
| | గూటూరు మురళీకన్నబాబు | తెలుగుదేశం | 60288 | ఓటమి |
| 16. 2019 | మేకపాటి గౌతంరెడ్డి | వైసిపి | 92758 | విజయం |
| | బల్లినేని కృష్ణయ్యనాయుడు | తెలుగుదేశం | 70482 | ఓటమి |
| 17. 2022 | మేకపాటి విక్రమ్‌రెడ్డి | వైసిపి | 1,02,074 | విజయం |
| | జి.భరత్‌కుమార్‌యాదవ్ | బిజెపి | 19332 | ఓటమి |



## పసుపులేటి హరి ప్రసాద్‌ని కలిసిన జనసేన నాయకులు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు టిటిడి ఎక్స బోర్డు మెంబర్ రాష్ట్ర హస్తకళ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ని పుంగనూరు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు విరూపాక్షి తమ కార్యకర్తలతో మర్యాదపూర్వంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి హరి నాయక్ నాయకులు బాలాజీ నాయక్ వెంకటేష్ రేవంత్ కుమార్ టీవీ రమణ మురళి నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శాప్ చైర్మన్ రవి నాయుడు ఘనంగా జన్మదిన వేడుకలు

**తిరుపతి పొలిటికల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ రవి నాయుడు జన్మదిన వేడుకలు తన అభిమానులు ఘనంగా నిర్వహించారు. తిమ్మినాయుడుపాలెం తన కార్యాలయంలో భారీగా వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయనకు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ జేబీ శ్రీనివాసులు ఆర్ సి మునికృష్ణ పులిగోరు మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మ సేవలో జిల్లా జడ్జి అరుణ సారిక



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మను జిల్లా న్యాయమూర్తి అరుణ సారిక దర్శించుకున్నారు. ఆలయ ఉప కమిషనర్ ఏకాంబరం వారిని ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. మండపంలో వేద ఆశీర్వాదం అమ్మవారి మెమెంటో పవిత్ర తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు. ఎస్ఐ నాగేశ్వరరావు, ఆలయ అధికార సిబ్బంది, న్యాయమూర్తి అరుణ సారిక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ కార్యాలయం ఏర్పాటు చేయాలి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం సిపిఐ ఏఐటియుసి నాయకులు పుంగనూరులో ఈఎస్ఐ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు ఎక్కువ శాతం ఉన్నందున వారికి ఈఎస్ఐ సౌకర్యం అందుబాటులోకి తేవాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు ఏ. పి. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ చిత్తూరు ఉమ్మడి జిల్లా కార్యదర్శి జే. రామచంద్రయ్య ఏఐటీయూసీ పుంగనూరు పట్టణ కార్యదర్శి పి.వెంకటరమణారెడ్డి సిపిఐ పట్టణ కార్యదర్శి కే.రామమూర్తి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు యస్.మున్న తదితరులు పాల్గొన్నారు.



## వెంకట రాఘవరెడ్డికి మాజీ ఎమ్మెల్యే బియ్యపు శ్రద్ధాంజలి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** మండలంలోని అమ్మ పాళెం గ్రామంలో మాజీ ట్రస్టు బోర్డు మెంబరు, మాజీ సర్పంచ్ కందాటి వెంకటరాఘవ రెడ్డి అనారోగ్యంతో మరణించారు. వారి పార్థివ దేహానికి శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో యుగంధర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి,రఘుకేశవ రెడ్డి, కందాటి చంద్రారెడ్డి, దశరథరామీ రెడ్డి, శివ, రోహిత్, కారిమేటి దేవ, మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్, నియోజవర్గం యువజన అధ్యక్షుడు శ్రీవారి సురేష్ మాజీ కౌన్సిలర్ ఉత్తరాజి శరవణ కుమార్ ,కంటా ఉదయ్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మధు రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, తదితరులు సంతాపం తెలియజేశారు.

## పాత వీరాపురం ధర్మరాజుల తిరణాలు పోస్టర్ ఆవిష్కరణ

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని పాత వీర పురంలో శ్రీకృష్ణ శ్రీ ద్రౌపతి దేవి ధర్మరాజుల స్వామి 51 వ వార్షిక బ్రహ్మోత్సవ గోడ పత్రికను ఆదివారం పాత వీరాపురం గ్రామం పెద్దలు నాయకులచే ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాత వీరాపురం గ్రామ సర్పంచ్ మంజుల ఎక్స్ జడ్పిటిసి ముని రంగా రెడ్డి ఎక్స్ ఎంపీటీసీ మునిరత్నం రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ కొంగర కృష్ణారెడ్డి గ్రామ పెద్దలు కే మనోహర్ రెడ్డి పి బలరాం రెడ్డి కే భూలక్ష్మి గంగమ్మ మునెమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.



## బీజేపీ మండల స్థాయి కమిటీ అభ్యర్థుల ప్రకటన



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ఆదివారం ఉదయం సత్యవేడు మండలంలోని విశ్రాంత ఎన్జీవో భవనంలో తిరుపతి జిల్లా బిజేపీ అధ్యక్షులు సామాంచి శ్రీనివాసులు సూచనల మేరకు సత్యవేడు మండల బిజేపీ అధ్యక్షులు బాలాజీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు తిరుపతి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సత్యవేడు మునికృష్ణయ్య మరియు సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ బండారు మోహన్ బాబు సమక్షంలో నూతన మండల కమిటీని ప్రకటించడం జరిగింది.బీజేపీ మండల కమిటీలో ఉపాధ్యక్షులుగా సత్యవేడుకు చెందిన ఎం. పద్మప్రియ, బి. శ్రీదేవి, కోటి, బి. వినోద్ కుమార్,పుదుకుప్పం శేఖర్ రెడ్డి,వానెల్లూరు ఆసయ్ ముగంను నియమించగా సత్యవేడుకు చెందిన ఓబీసీ మండల మోర్చా నరేంద్ర మరియు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ డి శ్రీకాంత్ లను బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిలుగా నియమించారు. కార్యదర్శిలుగా సత్యవేడుకు చెందిన రాజా, వి రవి, కే గిరిధర్, వి ఆర్ కండ్రిగకు చెందిన సుందరం, కాదిరివేడుకు చెందిన ఎస్ పద్మ, రాజగోపాలపురానికి చెందిన జయంతిరాజుని, కోశాధికారిగా రాచపాళెంకు చెందిన బి. సుమలతను నియమించారు. కొత్తగా నియమితులైన పార్టీ కమిటీ నాయకులందరికి మండల అధ్యక్షులు బాలాజీ శుభాకాంక్షలు తెలుపుతూ మండలంలో బీజేపీ పార్టీ బలోపేతం దిశగా కలసికట్టుగా పనిచేయాలని కోరారు. సత్యవేడు మునికృష్ణయ్య మాట్లాడుతూ కొన్ని సిద్ధాంతాలను ఫాలో అవుతూ క్రమశిక్షణతో పని చేసే మన పార్టీలో కష్టపడి పని చేసే వారిని పార్టీ ఎప్పుడు గుర్తించి ఇంకా మంచి పదవులను ఇవ్వటంలో ముందుంటుందని గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కిసాన్ మోర్చా శేఖర్ నాయుడు, యువమోర్చా దినకరన్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్ చిరంజీవి, నాగభూషణం పార్టీ కార్యకర్తలు మధుశెట్టి శాంతకుమార్ పాల్గొన్నారు.



## సీనియర్ జర్నలిస్టుకు ఘన సన్మానం


**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు సీనియర్ జర్నలిస్టు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామచంద్రయ్యను ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిం చారు. ఆదివారం తిరుపతి మంగళం రోడ్డు శ్రీబాలాజీ ఫెడ్ టాప్ ఫంక్షన్ హాల్లో జరిగిన మీడియా ఫెడరేషన్ జిల్లా మహాసభలు సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపకులు ఢిల్లీబాబు ఆధ్వర్యంలో టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ తదితరులు రామచంద్రయ్యకు పూలమాలవేసి సాలువతో సత్కరించి చిత్ర పటాన్ని బహుకరించారు.

## ప్రేమికులకు అడ్డాగా మారిన చిల్డ్రన్స్ పార్క్!

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ తల్లిదండ్రులు తమ పిల్లలతో ఈ వేసవి కాలంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆడిపించుకునేందుకు తీసుకొస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే చిల్డ్రన్స్ పార్క్ నేడు లవర్స్‌తో కలకలం రేపింది. పిల్లలు ఆడుకునే పార్క్‌లో ఇలా లవర్స్ అసభ్యకరంగా పిల్లలు ఆడుకునే ప్రదేశంలో అసభ్యకర చేష్టలకు పాల్పడుతున్నారు. అధికారులు స్పందించి తగ్గిన చర్యలు తీసుకోవాలని పిల్లలు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిర్వాహకులపై మండిపడుతున్నారు. గతంలో అనేక పర్యాయాలు ఇలాంటి అరాచక కార్యక్రమాలపై సంబంధిత అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదులు అందిన స్పందించకపోవడంతో రోజురోజుకి ఇక్కడ అసాంఘిక కర్యక్రమాలు అధికమవుతున్నాయి. ఇక చీకటి బడితే ఈ ప్రాంతంలో వాచ్మెన్ కూడా కరువు అవడంతో ఇక దొడ్డిదారులలో లోనికి ప్రవేశించి మద్యం బాబుల ఆగడాలను చెప్పవలసిన పనిలేదు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలపై చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.







## చుల్లూరు జాతరలో బియ్యపు వాణి రెడ్డి

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం చెల్లూరు గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ సంతాన సంపద ముత్యాలమ్మ తల్లి జాతర శుభ సందర్భంగా అమ్మవారికి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు వాణి రెడ్డి సారే సమర్పించారు. ముందుగా చెల్లూరు గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు స్వాగతం పలికి అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన ప్రకాష్ యాదవ్,శ్రీను యాదవ్, కమలాకర్ రెడ్డీ, కేసువులు రెడ్డి, గురునాథం, ఎల్లయ్య, వర్మ, మధు, ఉమా, దేవా, పవన్, దినేష్, తేజ, వెంకటేష్, ప్రేమ్, సాంబ, భరత్, మోహన్, విజయ్, మహేష్, దాన, మంజు, సాయి, యువరత్న, వంశీ, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా మెగా శాఖాహార ర్యాలీ

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరులోని త్రినేత్ర పిరమిడ్ దివ్య ధ్యాన దేవాలయం ధ్యాన సభ్యుల చే మెగా శాఖాహార ర్యాలీ ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా త్రినేత్ర పిరమిడ్ దివ్య ధ్యాన దేవాలయం ధ్యాన సభ్యులచే మెగా శాఖాహార సంఘ సభ్యులు మాట్లాడుతూ పత్రీజి ఆశయాలు సాధన కోసం ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలోని 108 పిరమిడ్ దివ్య ధ్యాన దేవాలయం ధ్యాన సభ్యులచే ఈ నెల 25 వ తేదీ ఆదివారం ఒకే సమయంలో శాఖాహార ర్యాలీ నిర్వహించచడంజరుగుతుందన్నారు. అందులో భాగంగా పుత్తూరు పుర వీధులలో ఈ ర్యాలీల్లో చేయడం జరిందన్నారు.ఈ ర్యాలీలో పాల్గొని విజవంతం చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## పర్యాటకులపై తేనెటీగల దాడి

### – ఆరుగురుకి తీవ్ర గాయాలు.. ఒకరి పరిస్తితి విషమం

**వాకాడు మేజర్‌న్యూస్ :** మండలంలోని తూపిలిపాళెం సముద్ర తీరనా తిరుపతికి చెందిన పలువురు పర్యాటకులపై ఆదివారం తేనెటీగలు దాడి చేసి ఆరుగురిని తీవ్రంగా గాయ పరిచాయి. బాధ్యతలు వివరాల మేరకు తూపిలిపాళెం బీచ్ అందాలు చూడాలని, సముద్ర స్నానాలు చేయాలని ఎంతో ఆనందంలో తిరుపతి నుంచి మూడు కుటుంబాలకు చెందిన 15 మంది కలసి వ్యాన్లో వ చ్చారు. స్నానాలు ఆచరించి మధ్యాహ్నం సవక చెట్లు మధ్యలో వనభోజనాలు చేసే క్రమంలో అటు వైపుగా వెళుతున్న మేకలు తేనెటీగల రొట్టెలను కదిలించడంతో ఒక్కసారిగా ఈగలు పక్కనే భోజనాలు చేస్తున్న పర్యాటకులపై దాడి చేశారు. వెంటనే వారు చెట్ల మధ్యలో చెల్లా చెదురుగా పరుగులు తీశారు. కొంత మంది స్పృహతప్పి కిందపడిపోవడంతో ఈగలు చుట్టిముట్టి తీవ్రంగా గాయపరచడం జరిగింది. ఈ దాడిలో 6 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో ఎం కార్తీక్ (8), ఎం రిషీత్ (12), పి సుమంత్ (14), పి సోమశేఖర్(15), ఎం సింధూర(29), ఎం ప్రశా ంత్(30) ఉన్నారు. వీరిని వాకాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ రవికుమార్ తన సిబ్బందితో సకాలంలో వైద్యం అందించారు. ఐతే ప్రశాంత్ శరీరంపై ఎక్కువ ఈగలు దాడి చేయ డంతో పరిస్థితి విషమంగా ఉంది.



## వీరసైనికుల వీరోచిత పోరుకు..

# వేదాయపాలెంలో తిరంగయాత్ర




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** కాశ్మీర్ పహాల్గాంలో తీవ్రవాదుల దాడి అనంతరం భారత్ ప్రభుత్వం చేయట్టిన ఆపరేషన్ సింధూర్‌లో తీవ్రవాద శిభిరాలను చేయడంలో వీర సైనికుల వీరోచిత పోరుకు మద్దతుగా దేశావ్యాప్తంగా మువ్వెన్నల జెండాతో తీరంగా ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో నెల్లూరు నగరంలోని వేడాయపాలెం సెంటర్ నుంచి అయ్యప్పాగుడి సెంటర్ వరకు భారీఎత్తున తిరంగా ర్యాలీ ఆదివారం జరిగింది. వందేమాతరం.. భారత్ మాతాకీ జై.. వీరసైనికులకు జై, అమర సైనికులకు జోహార్లు.. పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలతో పెద్దఎత్తున పురవీ ధులలో మువ్వెన్నుల జెండా చేబుని ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగరాల సురేష్ మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ ఒక ట్రయిల్ మాత్రమే పాకిస్తాన్ చూసిందని కాశ్మీర్ తీవ్రవాదుల ఆగదాలు ఆపకపోతే మరిన్ని ఆపరేషన్ సిందూర్‌లు పాక్ చూడాల్సివస్తుందని హెచ్చరించారు. ఈ పోరులో అమరులైన సైనికులకు జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమం లోవేదయపాలెం బీజేపీ మండల అధ్యక్షులు లింగాల రామకృష్ణ, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరరామిరెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్‌సీ పెంచలయ్య, రూరల్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ మండ్ల ఈశ్వరయ్య, కార్పొరేటర్లు భీమినేని మురహరి, బూడిద పురుషోత్తం, బద్దెపుది గిరి, టీడీపీ డివిజన్ల అధ్యక్షులు మలేపాటి వెంకటేశ్వర్లు, మల్లిబోయిన వెంకటేశ్వర్లు, గుద్దేటి చెంచెయ్య, ఉప్పు భాస్కర్, బీజేపీ నాయకులు పి.మల్లికార్జున, గుంజి కృష్ణ, టీడీపీ మైనారిటీ నాయకులు జావెద్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోకెల్లా తీయనైన పదం అమ్మ : మంత్రి కుమార్తె షరిణి





**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** అమ్మ.. ఆ పదంలో ఆప్యాయత, అనురాగం, ఆనందం, ఆత్మీయత, ఆదర్శం, కమ్మదనం, తీయదనం ఎంత చెప్పినా తక్కువేనని.. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరిణి అన్నారు. ఈ సందర్భంగా నగరంలోని పప్పులవిధిలో జరిగిన ముక్కల ద్వారకనాథ్ మిత్రమండలి వారి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన తల్లికి వందనం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఈ గొప్ప కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రపంచంలోకెల్లా తీయనైన పదం అమ్మ అని అమ్మ ఋణం ఎన్ని జన్మలు ఎత్తినా తీర్చుకోలేనిదన్నారు.మాటలకు అందనిది అమ్మ ప్రేమ అని.. బ్రహ్మ సృష్టించిన వాటిలో అమ్మను మించిన అపురూపం లేదన్నారు. అమ్మ అంటే ఓ అనుభూతి.. ఓ అనుబంధం.. ఓ ఆప్యాయత.. ఓ ఆత్మీయత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తల్లులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ కలయిక



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏబీయం కళాశాలలో చదివిన 1994 పదో తరగతి విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 1984వ సంవత్సరంలో గురువులుగా అయినా తెలుగు అధ్యాపకులు టీవీ శేషయ్య, ఇంగ్లీష్ అధ్యాపకులు డి.సుగుణమ్మ, హిందీ అధ్యాపకులు ఏ.సత్యకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు ఆనాటి విద్యా స్మృతులు గుర్తు చేసుకొని అప్పుడు జరిగిన కొన్ని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ముగ్గురు ఉపాధ్యాయుని విద్యార్థులు ఘనంగా సత్కరించారు. పాఠశాలలో చదివిన విద్యార్థులు అందరూ కూడా ఏదో ఒక రంగంలో ఉన్నత స్థితిలో ఉన్నారని ఇది గురువుల తల్లిదండ్రుల బలమైన పునాది అని హాజరైన విద్యార్థులు ముక్తకంఠంతో తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఉన్నత ఉద్యోగాలు పొందిన ఖమ్మం జిల్లా అడిషనల్ ఎస్పీ విజయ బాబు విజయవాడ పోలీస్ కమిషనరేట్‌లో పనిచేస్తున్న ఏసీపీ బి.మోజెస్‌పాల్, వింజమూర్ ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ వై.రామకృష్ణను తోటి విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన ఎం.శ్రీనివాసులు, భాస్కర్, విలియంబుత్, రవికుమార్, నిజాముద్దీన్, సుగ్రీవులు, సాయిప్రసాద్, కొండారెడ్డి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కోడూరు బిచ్‌లో సందర్శకుల సందడి



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** తోటపల్లి గూడూరు మండలంలోని కొత్త కోడూరు బీచ్ లో ఆదివారం సందర్శకుల తాకిడి ఎక్కువైంది. అసలే ఆదివారం ఆపై సెలవు దినం కావడంతో కోడూరు బీచ్‌కి సందర్శకులు పోటెత్తారు. ఎండ వేడి ఎక్కువ కావడంతో దూర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో జనాభా కోడూరు బీచ్‌కి తరలివచ్చారు. ఎండవేడిని తట్టుకునేందుకు అందరూ సముద్ర సముద్ర స్నానం చేస్తూ సేద తీరారు. ఈ క్రమంలో కొత్త కోడూరు బీచ్‌లో ఆహ్లాద వాతావరణం నెలకొంది.

## జాతరలో సోమిరెడ్డి పూజా కార్యక్రమాలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కప్పల దొరువు గ్రామంలో ఆదివారం గ్రామ దేవత కనకదుర్గమ్మ జాతర మహెూత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధికార పార్టీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గ్రామస్తుల ఆహ్వానం మేరకు జాతరకు విచ్చేశారు. కనకదుర్గమ్మకు పూజా కార్యక్రమాలు చేసి తీర్థప్రసాదాలు చేసుకున్నారు. ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. జాతర మహెూత్సవానికి రావడం చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు హర్షంవ్యక్తం చేశారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున యాదవ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## టెన్త్‌లో జిల్లా టాఫర్‌గా మేఘన

- రాష్ట్రంలో తృతీయస్థానం కైవసం
- పున:లెక్కింపులో పెరిగిన మార్కులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో పదవతరగతి విద్యార్థిని మేఘన మొన్నటి ఫలితాల్లో 600కు 591 మార్కులు లభించాయని వెల్లడికాగా ఆమె మార్కుల రీవాల్యేషన్ పెట్టించగా అనూహ్యంగా మార్కులు పెరిగి 598 రావడంతో ఆమె జిల్లా ఫస్ట్‌గా, రాష్ట్రంలో తృతీయస్థానం కైవసం చేసుకుంది. స్థానిక శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం టెక్నో ఉన్నతపాఠశాలలో చదువుతున్న మేఘన 10వ తరగతి పరిక్షలకు హాజరుకాగా ఫలితాల్లో ఆమెకు 591 మార్కులు రాగా ఆవిద్యార్థిని తాను రాసిన పరిక్షలను బట్టి ఇంకా అధికంగా మార్కులు రావాల్సి ఉందని భావించి రీవాల్యేషన్‌కు దరఖాస్తు చేసింది. మార్కులను పున:లెక్కించగా 598 మార్కులు వచ్చినట్లు అధికారులు నిర్ధారించారు. దాంతో ఆ విద్యార్థిని నెల్లూరు జిల్లాలోనే ప్రథమస్థానంలో నిలవడంతోపాటు రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచింది. తల్లిదండ్రుల సహకారంతో రీవాల్యేషన్ చేయించగా ఆ విద్యార్థిన నమ్మకం నిజమైంది. అనూహ్యంగా 7మార్కులు పెరిగాయి. ఆత్మకూరు విద్యా చరిత్రలోనే ఇంతపెద్దగా మార్కులు రావడం రికార్డు కాగా రీవాల్యేషన్‌లో 7మార్కులు పెరగడం మరింత విశేషం, విద్యార్థిని మేఘనను ఆదివారం చైతన్యస్కూల్లో జనరల్ మేనేజర్ కొండారెడ్డి అభినందించి సన్మానించారు. వివరాలను విలేకరులకు వెల్లడించారు. ఆమెతోపాటు ఈస్కూల్లో 590మార్కులు సాధించిన ఆరుమంది విద్యార్థులను కూడా అభినందించి సన్మానాలు చేశారు. ఈకార్యక్రమంలో కొండారెడ్డితోపాటు పాఠశాల రీజనల్ ఇన్‌చార్జ్ జి.శైలేష్, కోఆర్డినేటర్ షేక్ బాషా, ప్రిన్సిపాల్ గంగాధర్, పాఠశాలకు చెందిన వెంకటరమణ, కళ్యాణి, లక్ష్మికాంత్ తదితరులు పాల్గొన్నారు.